# SwachhataPakhwada in the Ministry of External Affairs

February 01, 2023

## విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలో స్వచ్ఛత పఖ్వాడా

ఫిబ్రవరి 1, 2023

1. కేంద్ర ప్రభుత్వ శాఖలు/విభాగాల షెడ్యూల్ ప్రకారం విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ 2023 జనవరి 01-15 మధ్య ప్రాంతీయ పాస్‌పోర్ట్ కార్యాలయాలు, విదేశాల్లోని భారతీయ మిషన్‌లు/పోస్ట్‌లు, బ్రాంచ్ సెక్రటేరియట్‌లు మరియు భారత్‌లో సబార్డినేట్ కార్యాలయాలు సహా 425 పైచిలుకు ప్రాంతాల్లో స్వచ్ఛత పఖ్వాడా పాటించింది.

2. శాఖలోని ఇతర సీనియర్ అధికారులతో కలిసి విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి (ఈఏఎం) డా. ఎస్. జైశంకర్ 2023 జనవరి 13న సౌత్ బ్లాక్‌లో స్వచ్ఛతను తనిఖీ చేశారు. సౌత్ బ్లాక్‌లోని పలు సెక్షన్లు, వాష్‌రూమ్‌లు, కొత్తగా ఏర్పాటు చేసిన మీటింగ్ రూమ్, మరమ్మతు చేసిన క్యాంటీన్‌లను ఈఏఎం పరిశీలించారు. స్వచ్ఛత పఖ్వాడాను విజయవంతం చేయడానికి శాఖలోని ఉద్యోగులు చేసిన కృషిని ఈఏఎం ప్రశంసించారు.

3. పఖ్వాడా సందర్భంగా కార్యాలయ ప్రాంగణాల్లో శుభ్రతను మరింత పెంపొందించడం, స్క్రాప్/వ్యర్థాలను తొలగించడం మరియు ఈ సందేశానికి ప్రాచుర్యం కల్పించేలా సోషల్ మీడియాను విస్తృతంగా వినియోగించుకోవడంపై ప్రధానంగా దృష్టి పెట్టారు. విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ మరియు భారత్‌లోని దాని అన్ని కార్యాలయాలు / సబార్డినేట్ కార్యాలయాలు అలాగే విదేశాల్లోని భారతీయ మిషన్‌లు / పోస్ట్‌లలో కీలకమైన ప్రదేశాల్లో స్వచ్ఛత బ్యానర్లను ప్రదర్శించారు. తమ కార్యాలయాలు మరియు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు అధికారులు శ్రమదానం చేశారు. మరుగుదొడ్లు, బాత్రూమ్‌లు, మెట్లు, కారిడార్లను శుభ్రం చేసేందుకు అలాగే పేపర్ వ్యర్థాలు, ప్లాస్టిక్ వ్యర్థాలు ఇంకా ఈ-వ్యర్థాలను వేరు చేసేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించబడ్డాయి. దివ్యాంగులకు కూడా మరుగుదొడ్లు అందుబాటులో ఉండేలా సౌత్ బ్లాక్, జవహర్‌లాల్ నెహ్రూ భవన్ మరియు సుష్మా స్వరాజ్ భవన్‌లో వివిధ బృందాల ద్వారా సమీక్షలు నిర్వహించబడ్డాయి.

4. విదేశాల్లోని భారతీయ మిషన్‌లు / భారత్‌లోని ఆర్‌పీవోలు స్వచ్ఛతా పఖ్వాడాలో చురుగ్గా పాలుపంచుకున్నాయి. స్వచ్ఛత కార్యక్రమాల్లో (i) రక్తదాన శిబిరాలు (ఈవోఐ ఖాట్మండు, ఏహెచ్‌సీఐ మొంబాసా మరియు ఆర్‌పీవో హైదరాబాద్) (ii) వీధి నాటకాలు (ఇస్తాంబుల్ మరియు సిత్వే సీజీఐలు , మరియు పాస్‌పోర్ట్ ఆఫీస్ విశాఖపట్నం) (iii) వ్యర్థాల తొలగింపునకు సంబంధించిన వాక్‌లు (సీజీఐ సిత్వే, ఈవోఐ ఏసన్‌షియోన్, పరాగ్వే మరియు ఆర్‌పీవో లక్నో) (iv) వెబినార్‌లు (ఈవోఐ హేగ్, ఏహెచ్‌సీఐ మొంబాసా, ఆర్‌పీవో సిమ్లా మరియు భోపాల్), (v) పెయింటింగ్ పోటీలు (ఏహెచ్‌సీఐ చిట్టగాంగ్, ఈవోఐ అంకారా, హెచ్‌సీఐ నైరోబీ మొదలైనవి), మరియు (vi) మొక్కలు నాటడం (హెచ్‌సీఐ సువా, ఈవోఐ బాకు, ఈవోఐ బ్రాజావిల్, ఆర్‌పీవో జలంధర్ తదితర ప్రాంతాల్లో) వంటివి నిర్వహించబడ్డాయి.

5. దేశ, విదేశాల్లో వేల కొద్దీ అధికారులు పాల్గొనడం ద్వారా స్వచ్ఛత పఖ్వాడా సమగ్రంగా మరియు విస్తృతంగా నిర్వహించబడింది.

**న్యూఢిల్లీ**
**ఫిబ్రవరి 01, 2023**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.